batukammanews.com
TEL/2019/78873

బతుకమ్మ

21 నవంబర్ 2026
శనివారం

తాజా వార్తల సద్దిమూట

వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేది లేదు..!



వయసు అయిపోతుంది

ప్రభుత్వ ప్రధాన సలహాదారులు సుదర్శన్ రెడ్డి 2 లో



నిజామాబాద్ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి


- జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క 2
- ఆర్మూర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- లబ్ధిదారులకు చేయూత పెన్షన్ల మంజూరీ పత్రాలు పంపిణీ

వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్న నిజామాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చేయూత పథకం కింద ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పెన్షన్లను మంత్రి సీతక్క లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

– నిజామాబాద్, బతుకమ్మ

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రారంభం..!

- లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు
- కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- భూరక్ష యాప్ ఆవిష్కరణ 2 లో



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం నూతన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా విచ్చేసి లబ్ధిదారులకు పెన్షన్ మంజూరీ పత్రాలు అందజేశారు. అదేవిధంగా ఖానాపూర్ డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థిక సాయం చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ ఆలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు భూపతి రెడ్డి, ధన్వాల్ సూర్యనారాయణ, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర మేయర్ కూరగాయల ఉమారాణి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డిప్యూటీ మేయర్ సల్మా తహసీన్ తదితరులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయూతను అందిస్తోందని అన్నారు.

– నిజామాబాద్, బతుకమ్మ



బయట తిరగనివ్వనంటూ..

హెచ్చరిక..!

కాళ్ళు మొక్కించుకున్న గడీల వాళ్ళను తలిమి కొట్టిన సంస్కృతి మాది.. 2

మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డిపై మంత్రి సీతక్క ఫైర్..

మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర మంత్రి మంత్రి సీతక్క భావోద్వేగానికి గురయ్యారు. శుక్రవారం జిల్లా పర్యటనలో భాగంగా భీంగల్ లక్ష్మినర్సింహాస్వామి ని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి సీతక్క దర్శించుకున్నారు.

– భీంగల్, బతుకమ్మ

బాలల సంక్షేమానికి, భద్రతకు బలమైన చట్టాలు..!

అదనపు జిల్లా జడ్జి దుర్గాప్రసాద్ 2 లో



సమాజంలోని సామాజిక పరిస్థితులు బాలల జీవనస్థితిగతులపై ప్రభావం చూపుతాయని నిజామాబాద్ నాల్గవ అద నపు జిల్లాజడ్జి దారావత్ దుర్గా ప్రసాద్ తెలిపారు. అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ బాలుర పరిశీలక గృహంలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని బాలలతో మాట్లాడారు. గుడ్ మార్నింగ్ చిల్డ్రన్స్ అంటు పలకరిస్తు.. బాలలందరిదితో అనిపిస్తు నవ్వులు పూయించారు. ఇక్కడికెందుకు వచ్చారు. ఎందుకు ఉన్నారు.. నాలుగు గోడల మధ్య ఉండాల్సిన అవసరమేమోచ్చింది అంటు వాకబు.

– నిజామాబాద్ లీగల్, బతుకమ్మ

బాలల సంక్షేమానికి,భద్రతకు బలమైన చట్టాలు..

మీకోసం స్వేచ్ఛ ప్రపంచం ఉంది కదా అని తెలియజేస్తూ.. బాలల జవాబు కోసం కాసేపు ఎదురు చూస్తూ మళ్లి తానే ఓకే చిల్డ్రన్స్ అంటు నేనెవరో తెలుసా ఒక ప్రశ్నను సందిస్తూ సమాధానం కోసం ఆశించేలోపె బాలలందరు మూకుమ్మడిగా.. జడ్జ్.. జడ్జ్ అంటు బిగ్గరగా చెప్పడంతో ఓకే చిల్డ్రన్స్ నేనెవరో గుర్తు పట్టినందుకు సంతోషం అంటు మాట్లాడటం మొదలు పెట్టారు జడ్జ్ దుర్గా ప్రసాద్. ప్రపంచంలోని అన్ని దేశాలకు ప్రాతినిధ్యం వహించే ఐక్యరాజ్య సమితి 1954 సంవత్సరంలోనే అంతర్జాతీయ బాలల దినోత్సవం జరపాలని నిర్ణయించిందని తెలిపారు. 1959 లో బాలల హక్కులను గుర్తిస్తూ ప్రకటన చేసిందన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 20 న అంతర్జాతీయ బాలల దినోత్సవం నిర్వహించుకుంటున్న విషయాన్ని ఆయన బాలలకు తెలియజేశారు. మన భారత దేశంలో దేశ ప్రథమ ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి రోజైన నవంబర్ 14 న జాతీయ బాలల దినోత్సవం జరుపుకుంటున్న తీరును తెలిపారు.బాలల సంక్షేమం, భద్రత కోసం బలమైన చట్టాలు ఉన్నాయి తెలుసా..విద్యను అభ్యసించడానికి విద్య హక్కుచట్టం... బాలలు బంగారు భవిష్యత్ నిర్మించుకోవడానికి వీలుగా విద్యనే పునాది అని చాటి చెప్పిన చట్టం. చట్టం అనే మెట్లతో ఆశలసౌదం నిర్మించుకుని ప్రతిష్టంగా ఉంచుకోవాలని ఉద్భోదించారు.విద్యావాకాశాలను ఉపయోగించుకుని ఆకాశంలో విహరించాలి డ్రోన్స్ వలె ప్రకృతి అందాలను చిత్రికరించాలని అన్యాయపు చెదలను చెదరగొట్టాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.అనారోగ్యానికి గురైతే మంచి వైద్య సదుపాయాలు పొందే హక్కులు, చైల్డ్ ప్రెండ్లి జస్టిస్ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. మరీ ప్రత్యేకంగా తెలియజేపుతున్నది ఏమంటే బాలలపై జరిగిన అత్యాచారాలను విచారించడానికి పోక్సో చట్టం బలమైన చట్టమని ఆయన తెలిపారు.మీరున్న సమాజంలో... మీ చుట్టుపక్కల పరిస్థితులు... సామాజిక అసమానతలు.. ఆర్థిక వెనుకబాటు... ఎన్ని ఎక్కిరిస్తున్న ఎనుకకు చూడకుండా విద్య అనే ఒక ఆసరాతో ఎదురీదుతూనే ఎదగాలని అది ఆకాశమంతా ఎత్తు ఉండాలని జడ్జి దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పరిశీలక గృహం పర్యవేక్షకులు నాగేశ్వర్ రావు,ప్రొబేషనరి ఆఫీసర్ యాసీన్ అహ్మద్, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ పవన్ కళ్యాణ్, జిల్లా సంక్షేమ అధికారిణి సౌందర్య,జిల్లా బాలల సంక్షేమ అధికారి చైతన్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బయట తిరగనివ్వనంటూ హెచ్చరిక..!

ఈ సందర్భంగా సీతక్క పర్యటన పై బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి చేసిన వాఖ్యలపై కంటతడి పెట్టుకున్నారు. నేను ఏం తప్పు చేశానని గిరిజన మహిళను నాకు సిగ్గు లేదు అని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఒక మహిళను పట్టుకొని అవమానించాడు. జిల్లాకు ఇంచార్జీ గా వచ్చినందుకు ఇదేనా నా పై మాట్లాడటం అన్నారు. నేను మాట్లాడితే నువ్వు తల ఎక్కడ పెట్టుకోలేవు ప్రశాంత్ రెడ్డి అన్నారు. నేను అనుకుంటే బయట తిరగలేవు, ఉరికించి కొడుత అంటూ సీతక్క వార్నింగ్ ఇచ్చారు.10 ఏళ్లు ఏలిన నువ్వు మంత్రిగా ఏం చేశావు చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఇదేనా నిజామాబాద్ ప్రజలు ప్రశాంత్ రెడ్డి కి నేర్పిన బుద్ధి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మేము కాళ్ళు మొక్కించుకొము. కాళ్ళు మొక్కించుకున్న గడిల వాళ్ళను తరిమి కొట్టే సంస్కృతి మాది అని సీతక్క ఫైర్ అయ్యారు. గిరిజన మహిళ మంత్రి అయినప్పటి నుంచి బీఆర్ ఎస్ టార్గెట్ నన్ను చేస్తుందన్నారు. కూతురు దుమ్మెత్తి పోస్తున్నట్లు మహిళల జోలికి వస్తే కేసీఆర్ పై అదే జరుగుతుందన్నారు. బాల్కొండ మహిళలు ప్రశాంత్ రెడ్డి బుద్దు మార్చుకోవాలని నిలదీయాలని పిలుపునిచ్చారు.

వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేది లేదు..!

నిజామాబాద్, బతుకమ్మ : పెద్ద మనిషిగా చెపుతున్న.. ఏళ్ళు గడిసి పోతున్నాయి.. అర్థం అయిందా...వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేది లేదు..అయినా మీకోసం తిరుగుతున్న అని బోధన్ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర మాజీ మంత్రి, పీసీసీ కోశాధికారి పి. సుదర్శన్ రెడ్డి చేయూత పెన్షన్ ల పంపిణీ సందర్భంగ బోధన్ నియోజకవర్గం లో చేసిన వ్యాఖ్యాలు కలకలం రేపింది. బోధన్ ఏమ్మెల్యే చేసిన వాఖ్యలు అటు రాష్ట్ర రాజకీయాలు ఇటు జిల్లా పాలిటిక్స్ లో చర్చకు దారి తీసాయి. మంత్రివర్గం లో చోటు దక్కక ఒకపుడు నైరాశ్యం లో బోధన్ ఏమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఉన్నారనే టాక్ ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం లో తొలి విడత నుంచి ఉమ్మడి జిల్లా నుంచి సుదర్శన్ రెడ్డి పేరు వినిపించింది. కానీ సామాజిక సమీకరణలో మంత్రి వర్గం లో మొదటి, రెండు విడతల్లో చోటు దక్కలేదు. తోలుతా స్పీకర్ పదవి ఆఫర్ చేసిన ఆయన దానిని సున్నితంగా తిరస్కరించారు.రాష్ట్రం లో హోంమంత్రి పదవి భర్తీ చేయకపోవడం తో అపాస్ట్ ను సుదర్శన్ రెడ్డికి ఇస్తారనే ప్రచారం జరిగింది. కానీ చివరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు పదవి దక్కింది. సుదర్శన్ రెడ్డి ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కు పెద్ద దిక్కు అయిదు సార్లు ఎమ్మెల్యే గా గెలిచారు. ఉమ్మడి రాష్ట్రం లో భారీ నీటి పారుదల శాఖ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పదవులను నిర్వహించారు. గడిచిన అసెంబ్లి ఎన్నికల్లో బోధన్ నియోజకవర్గం లో ప్రచారం సమయం లోను సుదర్శన్ రెడ్డి తనకు చివరి ఎన్నికలు అన్నారు. అప్పుడే జిల్లా లో సుదర్శన్ రెడ్డి రాజకీయ వారసులు ఎవరు అని చర్చ మొదలు అయింది. ఇప్పటికి రాష్ట్రం లో కొందరు మంత్రులు, సీనియర్ నాయకులు తాము వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేది లేదు అనే వాక్యాలు తరచు వినపడుతున్నాయి. కానీ జిల్లాలో, బోధన్ నియోజకవర్గం లో పిఎస్ఆర్ వారసులు ఎవరనే టాక్ మొదలయింది.

నిజామాబాద్ సమగ్ర అభివృద్ధికి

ప్రణాళికాబద్ధంగా కృషి



ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గత ప్రభుత్వ పదేళ్ళ పాలనలో నిజామాబాద్ జిల్లా ఆశించిన విధంగా అభివృద్ధి చెందలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం గత మూడు సంవత్సరాల నుండి రోడ్ల నిర్మాణాలు తదితర వాటికి నిధులు కేటాయిస్తున్నామని, అయితే ఇంకనూ పెద్ద ఎత్తున అభివృద్ధి జరగాల్సి ఉందని తెలిపారు. పార్టీలకు అతీతంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో విస్తృత స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో కలిగి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అవుతామని, ఈ ప్రాంత పెండింగ్ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిందిగా నివేదిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. అనేక ఇబ్బందులు ఎదురవుతున్న ప్రతికీ పేదల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే చేయూత పథకం కింద వివిధ వర్గాల వారికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేసిందన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి కూడా కొత్తగా పెన్షన్లు మంజూరు చేశామని తెలిపారు. ఇదే తరహాలో బీడీ కార్మికులకు సంబంధించి కూడా వారిని అన్ని విధాలుగా ఆదుకునేలా త్వరలోనే ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోనుందని వెల్లడిం చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని, స్వయం సహాయక సంఘాలకు ఇతోధికంగా ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నా రని అన్నారు. మహిళలు సంఘాలలో సభ్యులుగా చేరి ప్రభుత్వ తోడ్పాటుతో ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేయడంతో పాటు వ్యాపార లావాదేవీల నిర్వహణకు ఊతమందిస్తోం దని గుర్తు చేశారు. విద్యారంగ అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లను వెచ్చిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడె న్షియల్ స్కూళ్ళను ఏర్పాటు చేస్తోందని



అన్నారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అంటేనే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోందని అన్నారు. గత పాలకులు అనాలోచిత విధానాలతో ఇబ్బడిముబ్బడిగా చేసిన అప్పులకు ప్రతీ నెల 6వేల కోట్ల రూపాయలను వడ్డీ రూపంలో రేవంత్ రెడ్డి సర్కార్ చెల్లించాల్సి వస్తోందనీ ఆవేదన వెలిబుచ్చారు. అయినప్పటికీ ఎక్కడ కూడా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోకుండా అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన విజన్ తో కృషి చేస్తోందని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం కేంద్ర విమానయాన శాఖ మంత్రిని కలుస్తామని, డిచ్ పల్లిలో అన్ని వసతులతో కూడిన అతిథి గృహం నిర్మాణానికి, నిజామాబాద్ నగర మాస్టర్ ప్లాన్ అమలు కోసం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గానికి సంబంధించి 3150 మందికి నూతనంగా చేయూత పెన్షన్ లు జారీ కాగా, మంత్రి సీతక్క పలువురికి లాంచనంగా మంజూరీ పత్రాలను అందజేశారు. అంతకు ముందు ఆర్మూర్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన లు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, మున్సిపల్ చైర్ పర్సన్ లహరి, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రారంభం

రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలు పెద్ద ఎత్తున పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆర్థిక తోడ్పాటుతో మహిళలు వివిధ రకాల వ్యాపారాలను నిర్వహిస్తూ ఆర్థిక స్వావలంబనతో శాసించే స్థాయికి ఎదిగేలా జిల్లా యంత్రాంగాలు వారికి తోడ్పాటును అందించాలని మంత్రి సీతక్క సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాలను మహిళ పేరిట మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు. పేద కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నూతనంగా చేయూత పెన్షన్లను మంజూరు చేసిందని, ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే 20వేల పైచిలుకు మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేశామని తెలిపారు. ఇదివరకు పెన్షన్లు పొందుతున్న వారిలో ఏ ఒక్కరి పెన్షన్ కూడా తొలగించలేదని, కేవలం చనిపోయిన వారి పెన్షన్లు మాత్రమే తొలగించబడ్డాయని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. త్వరలోనే వృద్ధాప్య పింఛన్లు కూడా అర్హులైన కొత్త వారికి అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీలు మాట్లాడుతూ, గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేసిందని ఆక్షేపించారు. అప్పుల తాలూకు ప్రతీ నెల 6వేల కోట్ల రూపాయలను వడ్డీ రూపంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెల్లిస్తోందని అన్నారు. అయినప్పటికీ పేదల అభ్యున్నతి కోసం పెద్ద ఎత్తున సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద అర్హులైన కుటుంబాలకు ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తోందని, అదికూడా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, ఎవరికీ పైసా చెల్లించే పరిస్థితి లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకే డబ్బులను ప్రభుత్వం జమ చేస్తోందని అన్నారు. గుడిసెలు లేని తెలంగాణగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే సంకల్పంతో గుడిసెలలో నివసిస్తున్న వారికి రెండవ విడతలో ప్రాధాన్యత కల్పిస్తోందని తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అన్ని ప్రాంతాల అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు.



. . . భూరక్ష యాప్ ఆవిష్కరణ

నిజామాబాద్ నగరంలో ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు వీలుగా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ రాష్ట్రంలోనే తొలిసారిగా కలెక్టర్ ఇలా త్రిపాఠి పర్యవేక్షణలో ట్రైనీ కలెక్టర్ పి.సురేష్ రూపొందించిన భూరక్ష యాప్ ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. సాంకేతిక, సుపరిపాలనను అనుసంధానిస్తూ ప్రభుత్వ స్థలాలను పరిరక్షించేందుకు వీలుగా యాప్ రూపొందించడం గొప్ప విషయమని మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ ను, ట్రైనీ కలెక్టర్ సురేష్



ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డి, బతుకమ్మ : లింగంపేట్ మండలంలో వరి ధాన్యం కొనుగోలుపై రైతులతో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకాకపోవడంతో రైతులు తీవ్ర నష్టపోతున్నారు. లింగంపేట్ మండల కేంద్రంలో రైతులను కలిసినప్పుడు ఇంతవరకు ఇక్కడ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయలేదంటున్నారని, ప్రభుత్వం కొనకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులకు రైతులు తక్కువ ధరకే అమ్ముకుంటున్నారన్నారు. 2800 వందలకే క్వింటాల్ మాత్రమే సన్న వడ్లు కొనుగోలు చేస్తున్నారని,రైతుకు బోనస్ ఇవ్వడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం మాట నమ్మి సన్నాలు సాగు చేసినందుకు నష్టపోతున్నారన్నారు. దొడ్డు వడ్లు కొనే దిక్కు లేదు క్వింటాల్ కు 6 కిలోలు తరుగు పెడుతున్నారని, దీనితో రైతులు తీవ్ర నష్టపోతున్నారన్నారు. 40 రోజుల నుండి అక్కడే వడ్లు పోసుకొని ఉంటున్నారని, ప్రభుత్వం కొనపోవడంతో దళారులు ఇష్టం ఉన్న ధరలకు కొంటున్నారన్నారు. లింగంపేట్ మండలం భవానిపేట్ గ్రామంలో కర్ణాటక నుంచి వచ్చిన దళారులు 10 లారీలు కొనుగోలు చేసి రైతులకు మోసం చేసి డబ్బులు ఇవ్వకుండా ఫోన్ స్విచ్ చేసుకొని పారిపోయారని ఇది రైతుల పరిస్థితి అన్నారు. రైతులకు సన్న వడ్ల కు బోనస్ వెంటనే ఇవ్వాలని, యాసంగి రైతు బంధు డబ్బులు కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సన్నం వడ్లు, దొడ్డు వడ్లు కోతలు లేకుండా తరుగు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. బయట బియ్యం 10,000 కు క్వింటల్ ఉందని, కానీ



దళారులు రైతుల దగ్గర వడ్లు 2,800 వందలకే తీసుకుంటున్నారన్నారు. రాబోయే 2,3 రోజుల్లో వడ్లు కొనుగోలు చెయ్యకపోతే జిల్లా బంద్, కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఎస్ఐఆర్ పై కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు

తిప్పికొట్టడానికే బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ రాక

పాదయాత్ర విజయవంతానికి కలిసి కట్టుగా పనిచేయాలి..

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ..

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఎస్ ఐఆర్ పై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ఆరోపణలను తిప్పి కొట్టడానికే బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ ఈ నెల 23న ఇందూరుకు వస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు,ఆయా మోర్చాల అధ్యక్షులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నితిన్ నబీన్ జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు



చేపట్టిన తర్వాత తెలంగాణకు ఇది రెండోసారి రావడం అన్నారు. ఇందూరుకు మొదటిసారిగా వస్తున్నారని చెప్పారు. అయితే అధికారికంగా ఒకటి రెండు రోజుల్లో చెప్పడం జరుగుతుంద న్నారు. కావున ప్రతి నాయకుడు జన సమీకరణ ఎక్కువగా చేపట్టాలని సూచించారు. ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని ఇందూరు కాషాయా నికి అడ్డా అని తెలిపారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు. బిజెపి బలం చూపించాలని



పేర్కొన్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలపై ఇప్పటికే ప్రజలకు స్పష్టత వచ్చిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ గ్రాఫ్ పడిపోతుందని, వారి ఎమ్మెల్యేలే సీఎం రేవంత్ రెడ్డి పై చేస్తున్న ఆరోపణలు ఎందుకు ఉదాహరణ అన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి, ఫ్లోర్ లీడర్ ప్రమోద్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ జ్యోతి, కార్పొరే టర్లు, మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

డిఐఈవోకు వినతి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని,ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న ప్రైవేటు జూనియర్ కళాశాలల పైన చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, నగర అధ్యక్షులు సిర్రం పవన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలోని జిల్లా ఇంటర్ విద్యా శాఖ అధికారి జి.తుకారాంకి పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్



కళాశాలలలో సిలబస్ సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని,కొన్ని కళాశాలలో సమయానికి లెక్చరర్స్ రావడం లేదని వారిపై నిఘా ఉంచాలని కోరారు. ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన యూనిఫామ్స్ వెంటనే విద్యార్థులకు ఇవ్వాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని,అన్ని ప్రభుత్వ ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో నిరంతరం తనిఖీలు నిర్వహించాలని కోరారు. అదే విధంగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ జూనియర్ కళాశాలలలో పూర్తిస్థాయి ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారని, కోచింగ్ యాప్ ల పేరిట అదనపు ఫీజులు వసూలు చేస్తున్నారని,విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అనుమతులు లేకుండా ప్రచారం నిర్వహిస్తూ ముందస్తు అడ్మిషన్లను చేపడుతున్నారని వాటిని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు హనుమంత్, వీర, వంశీ, మనోజ్, కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహ సొసైటీలోని నూతన విలీన విద్య కేంద్రం ప్రారంభించిన సీపీ

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తారకరామా నగర్ లో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన విలీన విద్యా కేంద్రం, ఆటిజం ,హైపర్ ఆక్టివ్ డిసార్డర్, చదువులో వెనుకబాటుతనం విద్యార్థుల ఉన్నతి కోసం నూతనంగా ఏర్పాటు చేసిన నూతన విలీన విద్య కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యని పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం నూతన భవనంలోని తరగతి గదులను ప్రారంభించారు. తదుపరి దివ్యాంగ విద్యార్థులకు అందించే విద్య, ఇతర విషయాలను భవనంలోని తరగతి గదులను పరిశీలించి ఏ విధంగా వారికి వ్యాయామం, శిక్షణ, విద్య అందిస్తున్నారు. ఉపాధ్యాయులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, జిల్లా సంక్షేమ అధికారిని సౌందర్య మాట్లాడుతూ భగవంతుడు మనకు ఏ విధంగా జన్మనిచ్చినప్పటికీ మనకు అంగవైకల్యం, మానసిక బుద్ధిమాంద్యం లాంటివి ఉన్నాయని బాధపడాల్సిన అవసరం లేదన్నారు. భగవంతుడు ఇచ్చిన జన్మలో మనం ఏం సాధించ గలుగుతామని అనే దిశగా అడుగులు వేసి ముందుకు వెళ్లాలని మనో ధైర్యాన్ని కల్పించారు. అదేవిధంగా ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలు అంగవైకల్యంతో జన్మించారని నిరుత్సాహపడరాదని తెలిపారు. ముఖ్యంగా వారిని జన్మించిన తరువాత వారి నడవడికను గమనించి సరైన వైద్యులచే వైద్యంతో పాటు సదరు బాలుడు ఆసక్తి ఏ వైపు చూపుతున్నాడో గమనించి ఆ దిశగా సరైన ప్రోత్సాహాన్ని అందిస్తే ఉన్నత శిఖరాలు సైతం అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు. ఒక ఇంట్లో ఒక్కరు దివ్యాంగుడు ఉన్నప్పటికీ భరించలేక నిర్లక్ష్యం వహించిన ఘటనలు లేకపోలేవన్నారు. అలాగే సకలాంగులైనప్పటికీ వారిని సరైన నడవడికలు నడిపించకపోవడంలో తల్లిదండ్రుల వైఫల్యం కూడా అంతే ఉంటుందన్నారు.. అలాంటిది ఒక మానసిక దివ్యాంగ విద్యార్థుల ఉన్నతి కోసం కొన్ని సంవత్సరాలుగా వారి నడవడికను గమనిస్తూ వారి తల్లిదండ్రుల ప్రోద్బలంతో దివ్యాంగుల ఉన్నతి కోసం కృషి చేస్తున్న స్నేహ సొసైటీ వ్యవస్థాపకులు సిద్దయ్య, జ్యోతి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ పోలీస్ శాఖ తరపున సైతం దివ్యాంగుల ఉన్నతి కోసం



తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని సూచించారు. పోలీస్ శాఖకు సంబంధించి సమావేశాలు ఏర్పాటు చేసుకోని పోలీస్ పనితీరు అలాగే పోలీస్ శాఖ ఏ విధంగా పనిచేస్తుందని విషయాలు పట్ల విద్యార్థులకు కూడా తెలియపరుస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని సౌందర్య, లోకల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కొండారెడ్డి, వైస్ చైర్మన్ కనకయ్య, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలి

సింధు ప్రైవేట్ పాఠశాలను తనిఖీ చేసిన పట్టణ సీఐ తుల శ్రీధర్



బాన్సువాడ, బతుకమ్మ : విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పాఠశాల పరిసరాల్లో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పట్టణ సీఐ తుల శ్రీధర్ సూచించారు. ఇందులో భాగంగా శుక్రవారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఉన్న సింధు ప్రైవేట్ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి,విద్యార్థుల భద్రతకు సంబంధించిన అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సీఐ తుల శ్రీధర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యాజమాన్యాలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జారీ చేసే అనుమతులకు సంబంధించిన అంశాలను పరిశీలించినట్లు తెలిపారు. విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించడం పాఠశాల యాజమాన్యాల బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య ప్రతినిధులు జ్ఞానేశ్వర్, అనిల్, ప్రిన్సిపాల్ జగన్,మాజీ కౌన్సిలర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్ ఇళ్లలో ఈడీ దాడులు



ఖానాపూర్, బతుకమ్మ : ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకురాలు రేఖా నాయక్ ఇళ్లలో ఈడీ అధికారులు దాడులు నిర్వహించారు. మొత్తం రెండు చోట్ల ఏకకాలంలో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.40.96 కోట్ల సీఎంఆర్ ధాన్యం అక్రమాల కేసు నేపథ్యంలో ఈడీ సోదాలు చేశారు. సత్తెనపల్లిలోని రేఖా నాయక్‌కు చెందిన ఏఆర్ఎస్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో భారీగా ధాన్యం మాయం అయింది. ప్రభుత్వం కేటాయించిన ధాన్యంలో 9,639.962 మెట్రిక్ టన్నుల కొరత ఉన్నట్లు గతంలోనే పౌరసరఫరాల శాఖ తేల్చి చెప్పారు. గతంలోనే రేఖా నాయక్‌పై బీఎన్ఎస్ సెక్షన్లు 316(2), 316(5), 318(4), నిత్యావసర సరుకుల చట్టం కింద కేసు నమోదు చేశారు. ధాన్యం గోల్‌మాల్‌లో మనీలాండరింగ్ కోణంపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు.

నిధుల విడుదలలో రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలి

42వ డివిజన్ లో రోడ్డు పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నియోజకవర్గంలో అభివృద్ధి కోసం నిధులు విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని 42వ డివిజన్ లో గల చంద్రశేఖర్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్పెషల్ ఫండ్ విడుదల చేస్తే మరింత అభివృద్ధి జరిగే అవకాశం ఉందన్నారు. రాజకీయాలను పక్కన పెట్టి అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలన్నారు. తన అంతిమ లక్ష్యం కూడా అదే అని స్పష్టం చేశారు. గత కౌన్సిల్ సమావేశంలో విడుదల చేసిన 20 లక్షల నిధులతో పలు కాలనీలలో రోడ్డు, డ్రైనేజీ, కల్వర్టు ఇతర పనులు ప్రారంభమయ్యా యన్నారు. అలాగే వచ్చే కౌన్సిల్ సమావేశంలో కూడా మరిన్ని నిధులు విడుదల చేయాలన్నారు. ప్రధానంగా అర్బన్ కు చెందిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని??స్పెషల్ ఫండ్ విడుదల చేసేలా చూడాలన్నారు. ఇప్పటికే తాను అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, కార్పొరేటర్లు బెల్లాల్ శశాంక్, పసునూరి రాము,మఠం పవన్ బీజేపీ మండల అధ్యక్షుడు ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.



అత్యవసర సమయంలో అండగా.. సీఎం సహాయనిధి

5లక్షల విలువ చేసే ఎల్.ఓ.సి లెటర్ అందజేసిన ఎమ్మెల్యే కేటీఆర్..





ఇందల్వాయి,బతుకమ్మ:నిరుపేదలకు అత్యవసర సమయంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని సిరిసిల్ల నియోజకవర్గ లిఏమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. ఇందల్వాయి మండల కేంద్రానికి చెందిన తొగరి కాశీరాం కుమారుడు వరుణ్ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కేటీఆర్ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద ఐదు లక్షల రూపాయల ఎల్ఓసిని శుక్రవారం అందించారు, అనారోగ్య సమస్యలతో.. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్ర చికిత్స నిమిత్తం రూ.5లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. దీంతో 5లక్షలకు సంబంధించి ఎల్.ఓ.సి లెటర్ ను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మేల్యే తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులతో పాటు పలువురు స్థానిక సర్పంచ్ గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, నిజాంబాద్ రూరల్ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాజిరెడ్డి జగన్ మోహన్, మండల అధ్యక్షులు గంగా దాస్, గంభీరావుపేట్ మాజీ ఎంపీపీ సముద్ర లింగాపూర్ సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ రాజారాం, తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి...



రుద్రూర్, బతుకమ్మ: ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి అరవింద్ రెడ్డి సూచించారు. రుద్రూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ చేతుల మీదుగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతనంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా రూ.5 లక్షల పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కుటుంబంలో కుటుంబ పెద్ద మరణిస్తే ఈ పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ అరవింద్, ఏపీఓ రాజేశ్వర్, సెక్రటరీ ప్రేమ్ దాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరు చంద్ర శేఖర్, మాజీ జెడ్పిటిసి నారోజి గంగారాం, సిబ్బంది పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కు అందజేత..

కమ్మర్‌పల్లి, బతుకమ్మ :మండలంలోని డీసీ తండా గ్రామానికి చెందిన జరుపుల లలితకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కును గ్రామ సర్పంచ్ మంజుల దేవేందర్ శుక్రవారం రోజున అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి పథకం నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని, ఆడపిల్లల వివాహ సమయంలో తల్లిదండ్రులకు అండగా నిలుస్తూ ఆర్థిక భారాన్ని తగ్గిస్తోందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కల్యాణలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించిన ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేష్, గంగాధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



చుక్కా రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, బతుకమ్మ : శతవసంతాలను పూర్తి చేసుకున్న ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్యని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చుక్కా రామయ్య జన్మదినోత్సవం తెలంగాణ ప్రజలకు ,విద్యా వ్యవస్థకు గొప్ప పర్వదినమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన రామయ్య ఐఐటీ అనే పదాన్ని ప్రజలకు, విద్యార్థులకు పరిచయం చేసిన గొప్ప విద్యావేత్త అని కొనియాడారు. విద్యావేత్తగానే కాకుండా శాసనమండలిలో సభ్యుడిగా కూడా ఈ ప్రాంతంపై తనదైన ముద్రను వేశారని అన్నారు. చుక్కా రామయ్య, ప్రొఫెసర్ నాగేశ్వర్ లాంటి వారితో కలిసి పనిచేశానని గుర్తుచేస్తూ ఆ విషయాన్ని తాను గొప్పగా చెప్పుకుంటానని, అదృష్టంగా భావిస్తానని అన్నారు. శాసనమండలిలో సామాజిక సమస్యలు, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడమే కాకుండా సమస్యలకు పరిష్కారం కూడా సూచించే వారని గుర్తుచేశారు. చుక్కా రామయ్య శాసనమండలిలో ప్రస్తావన చేసేంత వరకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో డిగ్రీ కాలేజీ లేదన్న విషయం ఎవరికీ తెలియదని, వారు ప్రస్తావించిన తర్వాత ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నదని చెప్పారు. కాలానికి, రాజకీయాలకు చుక్కా రామయ్య లాంటి వారు అతీతులని, వారు ఆయురారోగ్యాలతో అందరికీ స్ఫూర్తినివ్వాలని ముఖ్యమంత్రి కోరుకున్నారు. చుక్కా రామయ్య ఆలోచనలు, సూచనలు, సలహాల మేరకు ప్రభుత్వం ముందుకు వెళుతోందని ముఖ్యమంత్రి అన్నారు. ముఖ్యమంత్రితో పాటు ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్, సీనియర్ జర్నలిస్టు రామచంద్రమూర్తితో పాటు పలువురు ప్రముఖులు చుక్కా రామయ్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయి

జిల్లా పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసి, ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలి

సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా పార్టీ ప్లీనంలో రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కేజీ రాంచందర్, కే. రమ

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నిజామాబాద్ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కోటగల్లీలోని డివికే నగర్, కే.వై. హాల్‌లో జిల్లా పార్టీ ప్లీనం నిర్వహించారు. ముందుగా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ ప్లీనారీకి ముఖ్య వక్తలుగా పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్స్ కేజీ రాంచందర్, కే. రమ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ?ప్రస్తుత రాజకీయ పరిస్థితులను సమగ్రంగా విశ్లేషించుకుంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు



నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువత, విద్యార్థుల సమస్యలపై ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని, ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని నాయకులు సూచించారు. పార్టీ కార్యకర్తలు రాజకీయ, సైద్ధాంతిక అవగాహనను పెంపొందించుకుంటూ ప్రజా పోరాటాల్లో క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పార్టీ బలాన్ని పెంపొందించడంతో పాటు కార్మిక, కర్షక, ప్రజా సంఘాలను బలోపేతం చేసి ప్రజా సమస్యలపై ఐక్య పోరాటాలను నిర్మించాలని ప్లీనం నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్, డివిజన్ కార్యదర్శులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్, నగర కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా నాయకులు గంగాధర్, మల్లేష్, కిషన్, మురళి, సీఎల్సీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.సంఘం, వీ.రవీందర్, పీపీడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి. గోదావరి, కే.సంధ్యారాణి, పీ.డీ.ఎస్.యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గణేష్, అనిల్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా, ఏఐయూకేఎస్ జిల్లా కార్యదర్శి నారాయణ, ఒడ్డెన్న,అరుణోదయ కళాకారులు గంగారాం, రమేష్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప భరోసా

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి గొప్ప భరోసాగా నిలుస్తోందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. నగరంలోని పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ మాట్లాడుతూ అనారోగ్యం, ప్రమాదాలు తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఖరీదైన వైద్య చికిత్సలు చేయించుకోలేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలవడం కాంగ్రెస్ ప్రభుత్వ మానవతా దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి వారికి అవసరమైన సమయంలో సహాయం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించే సీఎంఆర్ఎఫ్ పథకం అనేక మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందని తెలిపారు.నిజామాబాద్ పట్టణంలోని పలు డివిజన్లకు చెందిన మొత్తం 22 మంది లబ్ధిదారులకు రూ. 15 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసినట్లు షబ్బీర్ వెల్లడించారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు అయ్యేలా తన వంతు కృషి నిరంతరం కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి పారదర్శకంగా అమలవుతోందని ఆయన పేర్కొన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలు లేదా ఖర్చులు లేకుండా నేరుగా అర్హులైన లబ్ధిదారులకే చెక్కులు అందజేస్తున్నామని చెప్పారు.అధికారులు, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేసి నిజమైన అర్హులకు ఈ పథకం ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూడ చైర్మన్ కేశ వేణు, బొబ్బిలిరామకృష్ణ, జావిద్ అక్రమ్,?కరీం, రత్నాకర్, ఫహీం, అరుణ్ ఖాన్,అహ్మద్, నయీమ్ షహరాన్,పాపా ఖాన్, జాఫర్ హుస్సేన్, వహీద్, ముజాహిద్ ఖాన్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, పలుపురు ప్రముఖులు పాల్గొన్నారు.



ఘనంగా కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 42వ వర్ధంతి సభ

ఇందూర్, బతుకమ్మ : కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 42వ వర్ధంతి సభ, అమరవీరుల వర్ధంతి కార్యక్రమం నగరంలోని నాలుగవ డివిజన్ మాధవ నగర్ కామ్రేడ్ గంగుల నర్సన్న కాలనీలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భూమి భుక్తి విముక్తి కోసం పోరాటం చేసి మరలైన వీరులకు జోహార్లు తెలిపారు. దున్నే వానికి భూమి కోసం భూమి బుక్తి విముక్తి కోసం పోరాటం చేసి అమరులైన వీరులు, ఎర్రజెండ నీడలో బూటకపు ఎన్ కౌంటర్ లో అనారోగ్యంతో వృద్యాప్యంతో అమరులైన వీరులందరికీ పేరుపేరునా విప్లవ లాల్ సలాం తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై రైతులపై కార్మికులపై తెచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని అదేవిధంగా నిరంతరం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను



తగ్గించాలని డిమాండ్ చేశారు. సామ్రాజ్యవాద బూర్జువ గుండెల్లో రైలు పరిగెత్తిన విధంగా పోరాటం చేసిన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, కామ్రేడ్ ఎన్ వి కృష్ణయ్య, కామ్రేడ్ కొప్పుల కోటన్న, కామ్రేడ్ గంగుల నర్సన్న, ఎర్రజెండా నీడలో ఎంతోమంది వేల మంది అమరులైన వీరుల త్యాగాలు కొనసాగించాలంటే ప్రజల మధ్యలో ఉండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలకు మేలు చేస్తూ ఇల్లు లేని ప్రజలకు ఇల్లు ఇవ్వడం ఇండ్ల పట్టాలు లేని ప్రజలకు భూమిలేని పేద ప్రజలకు అన్ని అందిన రోజే వీరులకు నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతామన్నారు. ఈ కార్యక్రమములో కామ్రేడ్ వి కిషోర్, కామ్రేడ్ దశరథం, రాష్ట్ర నాయకులు కామ్రేడ్ బి. రవీందర్, రాష్ట్ర కోశాధికారి సంగీత, శ్యామ్, జిల్లా నాయకులు పళ్ళ మల్లేష్, కత్తుల మారుతి, పంజాల నరసింహులు, రాపాక సత్యనారాయణ, పల్లె నరసింహులు, గారబోయిన శంకర్, అనుష, రజియా, యాది మల్లు తదితరులున్నారు.

చర్చలు సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

ఎఐటీయూసి రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య



ఇందూర్, బతుకమ్మ : డిఎంఈతో సిపిఐ, ఏఐటీయుసి నాయకులతో చర్చలు సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎఐటీయూసి రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిజిహెచ్ లో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎఐటీయూసి రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య,?యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్ మాట్లాడుతూ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు, సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నాయకత్వంలో డిఎంఇని కలిసి జీతాల పెంపుదలపై చర్చలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చొరవతో చర్చలు సాఫీగా సాగి ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్నపేషెంట్కేర్, శానిటేషన్,సెక్యూరిటీ ఉద్యోగుల వేతనాలు రూ.20?243లకు పెంచటానికి ఒప్పుకున్నారు. పిఎఫ్ షేర్ క్రింద రూ.1800లు + ఇయస్ఐ షేర్ క్రింద రూ.152లు అనగా మొత్తం రూ.1952లు మినహాయించగా కార్మికుల చేతికి రూ.18291లు చేతికి వచ్చేటట్లు డిఎంఇ డాక్టర్ వాణి ప్రతిపాదించారు. కానీ యూనియన్ నాయకులు మొత్తం వేతనం పైన ఇయస్ఐ, పిఎఫ్ కట్ చేయాలని, కార్మికుని వాటాతో పాటు యాజమాన్యం వాటా కూడా కలిపి కార్మికుల ఖాతాల్లో జమచేయాలని, అలాగే సంవత్సరానికి 4 పండగ,4 జాతీయ,20 రోజుల హజరుకు ఒక రోజు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని,అలాగే సంవత్సరానికి 2 జతల యూనిఫారంగా ఒక నెల జీతం బోనస్ గా చెల్లించాలని గతంలో డిమాండ్ లెటర్ ఇచ్చామని ఆ అంశాలపై స్పష్టత లేకుండా ఒప్పుకోవటం సాధ్యం కాదని యూనియన్ నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగా మళ్ళీ ఒక సమావేశం యూనియన్ నాయకులతో నిర్వహించి సమస్యను సమరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సిపిఐ శాసన సభ్యులు (ఎమ్మెల్యే) కూనంనేని సాంబశివరావు డిఎంఇ కి సూచించారన్నారు. డిఎంఇ ఒక వారం రోజుల్లో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్ని విషయాలు చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కావున యూనియన్ తలపెట్టిన పోరాట కార్యక్రమాలను తాత్కాలికంగా వాయిదా వేసుకుంటున్నామని, న్యాయమైన కోర్కెలు పరిష్కారం కాని యడల భవిష్యత్తు పోరాటాలను నిర్ణయించుకొని ముందుకు వెళ్తామన్నారు, ఈ సమావేశంలో ఏఐటీయుసి జిల్లా కోశాధికారి ఎండి. ఫిరోజ్ అలీ, యూనియన్ నాయకులు భాగ్యలక్ష్మి, హైమది, స్వరూప, కవిత, భారతి, వెంకటేష్, సాయిలు తదితర కార్మికులు పాల్గొన్నారు.

సర్వర్ సమస్యలు.. రిజిస్ట్రేషన్ కు తిప్పలు..

- తహశీల్దార్ కార్యాలయంలో నిలిచిన భూ రిజిస్ట్రేషన్లు..
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రయవిక్రయ దారులు...



రుద్రూర్, బతుకమ్మ : వ్యవసాయ భూములు, ఇతర రిజిస్ట్రేషన్ల కోసం తహసీ ల్దార్ కార్యాలయానికి వచ్చిన క్రయవిక్రయదారులు సర్వర్ సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో భూ రిజిస్ట్రేషన్ల కోసం ధరణి పోర్టల్‌లో స్లాట్ బుక్ చేసుకుని ప్రభుత్వానికి చలాన్ల రూపంలో లక్షలాది రూపాయలు చెల్లించి రిజిస్ట్రేషన్ల కోసం వస్తే సర్వర్ సమస్య ఉందని సిబ్బంది చెప్పడంతో క్రయ విక్రయదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. భూమి రిజిస్ట్రేషన్ల కోసం తమ ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు సెలవులు పెట్టి, పనులు మానుకుని దూరప్రాంతాల నుంచి నిత్యం వచ్చి వెళుతున్నామన్నారు. సర్వర్ పని చేయనప్పుడు స్లాట్‌బుకింగ్ జరగ కుండా చర్యలు తీసుకుంటే తమకు ఈ తిప్పలు ఉండవని వారు పేర్కొ న్నారు. గత వారం రోజులుగా ఇదే తంతు జరుగుతుండడంతో తహసీ ల్దార్ కార్యాలయానికి వచ్చి సాయంత్రం వరకు వేచి చూసి రిజిస్ట్రేషన్లు జరుగకపోవడంతో ఇంటి బాట పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దొంగతనాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

. . . ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లే సమయంలో జాగ్రత్త పాటించాలి

. . . సదాశివ నగర్ ఎస్సై పుష్పరాజ్



సదాశివనగర్, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల ప్రజలకు సదాశివ నగర్ ఎస్సై పుష్పరాజ్ పలు సూచనలు చేశారు. ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లేటప్పుడు తలుపులు కిటికీలు సరిగ్గా మూసారు లేదో చూసుకోవాలి ఇంట్లో అధిక మొత్తంలో నగదు బంగారు ఆభరణాలు ఉంచుకోకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలన్నారు.కుటుంబ సభ్యులు అందరూ ఊరికి వెళ్లేటప్పుడు పోలీసులకు లేదా నమ్మకమైన పొరుగు వారికి సమాచారం ఇవ్వాలని, ఇంటి పరిసరాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి రాత్రి సమయంలో ఇంటిబయట లైట్లు వెలిగేలా చూసుకోవాలన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసులు రాత్రి గస్తిని పటిష్టం చేస్తున్నారని. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ద్విచక్ర వాహనాలు నిర్మానుష ప్రదేశాల్లో పార్కింగ్ చేయకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉంచి తప్పనిసరిగా లాక్ చేసుకోవాలని పేర్కొన్నారు. గ్రామంలో అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్టు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు అపరిచిత వ్యక్తులకు ఇంటి వివరాలు కుటుంబ సభ్యుల సమాచారం వెల్లడించకూడదు. ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్తున్న విషయాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని సూచించారు. మహిళలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో బంగారు ఆభరణాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి బ్యాంకు నుంచి పెద్ద మొత్తంలో నగదు తీసుకువెళ్లేటప్పుడు తగినజాగ్రత్తలు పాటించాలని తెలిపారు. గ్రామాల్లో రాత్రివేళలో అనుమానస్పద వ్యక్తులు లేదా కనిపించినట్టయితే వెంటనే డయల్ 112 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ సూచించారు.


ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం.

అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.



బాన్సువాడ, బతుకమ్మ : బాన్సువాడ మున్సిపాలిటీ కార్యాలయంలో శు క్రవారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పథకానికి సంబంధించిన ముఖ్య ఉద్దే శాలు, అర్హతలు, అమలు విధానం, లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాల గురించి అధికారులు వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, కుటుంబ పెద్దను కోల్పోయిన సంద ర్భంలో ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ రేష్మా ఏజాజ్, కౌన్సిలర్ హకీమ్, గజ్జల మహేష్, కో-ఆప్షన్ సభ్యుడు రోహిత్, మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున రెడ్డి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌లో లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి సీతక్క



. . . అతిథి గృహం నిర్మాణ పనులకు భూమి పూజ

. . . స్వాగతం పలికిన కలెక్టర్ ఇలా త్రిపాఠి







భీంగల్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా పర్యాటకను పెంచేందుకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క శుక్రవారం శాసన మండలి సభ్యులు బి. మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి భీమ్గల్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన లింబాద్రి గుట్టను సందర్శించి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు.ఆలయ చరిత్రను ఆలకించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయం వద్ద రూ. 4 కోట్ల నిధుల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న వసతి గృహానికి మంత్రి శంకుస్థాపన చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ భుజంగరావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మంత్రి సీతక్కకు పూల మొక్క అందించి ఘన స్వాగతం పలుకుగా, లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ధర్మకర్త ఆలయ సంప్రదాయాన్ని అనుసరిస్తూ మంత్రికి స్వామివారి పట్టు వస్త్రాలు సమర్పించారు.

రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి.

వ్యవసాయాధికారి వినోద్.

పిట్లం.బతుకమ్మ:పిట్లం మండలం రాంపూర్ గ్రామంలోఎల్‌నినో ప్రభావం పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో యాసంగి పంటల సాగుపై వ్యవసాయ అధికారి వినోద్ మాట్లాడుతూ, వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు చేపట్టాలని సూచించారు. నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. తక్కువ నీటితో పండే చిరుధాన్యాలు, పప్పుధాన్యాల పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సూక్ష్మ సేద్య పద్ధతుల ద్వారా ప్రతి నీటి బొట్టును సమర్థంగా వినియోగించుకోవాలని తెలిపారు.వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధిపతావరణ మార్పులు, ఎల్‌నినో వంటి ప్రతికూల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల సాగుతో పశుగ్రాస పంటఎదీ+=ూవీ+ రాజ్యనజువీజు ఎకరాకు 14000 చొప్పున సబ్సిడీ ఉంది.ఆయిల్ ఫామ్ సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కేత్ బచావో అభియాన్ లో భాగంగా పంట మార్పిడి, రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలని మరియు పంట విశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్ని ఎరువుగా మార్చుకోవాలని తెలియజేయడం జరిగింది . కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుంట అనిత, ఉప సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,వార్డు మెంబర్లు, ఏఈఓ + కావేరి,గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



22న బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కోఆర్డినేషన్ సమావేశం

ఇందూర్, బతుకమ్మ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేషన్ కమిటీల సంయుక్త జనరల్ బాడీ సమావేశం ఈ నెల 22 జరుగుతుందని, దానిని విజయవంతం చేయాలని కామ్రేడ్ బోసుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్‌లోని రోటరీ ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న సమావేశానికి కామ్రేడ్ టి. రవీంద్రనాథ్ గారు అధ్యక్షత వహించనున్నారన్నారు. ఈ సమావేశానికి సమావేశాన్ని కామ్రేడ్ బి.ఎస్. రాంబాబు ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ సమావేశానికి బ్యాంక్ ఉద్యోగులు, ఫెడరేషన్ నాయకులు, జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆహ్వాన సంఘం సభ్యులు కోరారు.

ముప్కాల్‌లో ఘనంగా చేయూత పెన్షన్ల పంపిణీ



లబ్ధిదారులకు పెన్షన్ మంజూరీ పత్రాలు అందజేసిన జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క

బాల్కొండ నియోజకవర్గ మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.21.91 కోట్ల రుణాలు పంపిణీ

పాల్గొన్న ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, కలెక్టర్ ఇలా త్రిపాఠి

ముప్కాల్, బతుకమ్మ : మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించాలనే లక్ష్యంతో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ, వ్యాపార కార్యకలాపాలను నిర్వహించుకునేందుకు ప్రభుత్వం సహకరిస్తోందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ముప్కాల్ మండల కేంద్రంలోని మణికంఠ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై కొత్తగా మంజూరైన చేయూత పెన్షన్ల లబ్ధిదారులకు పెన్షన్ మంజూరీ పత్రాలను శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఆర్డీఓ సాయన్నతో కలిసి అందజేశారు. అదేవిధంగా బాల్కొండ నియోజకవర్గంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.21.91 కోట్ల విలువైన రుణాలను చెక్కుల రూపంలో పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలో 4.63 లక్షల మందికి చేయూత పెన్షన్లు అందుతుండగా, వారిలో 3.50 లక్షల మంది మహిళలే ఉన్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, పాఠశాల విద్యార్థుల యూనిఫారాల కుట్టింపు వంటి బాధ్యతలను కూడా మహిళా సంఘాలకు అప్పగించామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలు కమీషన్ రూపంలో రూ.167 కోట్ల ఆదాయం ఆర్జించాయని వివరించారు. ఇందిరమ్మ క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్ల నిర్వహణలోనూ మహిళా సంఘాలను భాగస్వామ్యం చేస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, మహిళా సంఘాల ఆదాయ వనరులు పెంపొందేలా ఆర్టీసీ అద్దె బస్సులను సమకూర్చుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట మంజూరు చేస్తూ, స్వయం సహాయక సంఘాల ద్వారా ఇంటి నిర్మాణానికి అవసరమైన పెట్టుబడి కోసం రుణాలు అందిస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు ఇప్పటివరకు రూ.76 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని, 300కు పైగా మహిళా సంఘ భవనాలను నిర్మించామని తెలిపారు. 60 సంవత్సరాలు దాటిన మహిళలకు కూడా ఆర్థిక చేయూత అందిస్తున్నామని, స్వయం సహాయక సంఘం నుంచి రుణం తీసుకున్న సభ్యురాలు దురదృష్టవశాత్తు మరణిస్తే ఆమె తీసుకున్న రుణాన్ని మాఫీ చేయడంతో పాటు



రూ.10 లక్షల ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తున్నామని మంత్రి సీతక్క వివరించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని, ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అమలులోకి తెచ్చిందని మంత్రి సీతక్క తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, ఇప్పటికే ప్రతి నియోజకవర్గానికి 5,500 ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. రైతులకు రూ.23 వేల కోట్ల మేర పంట రుణమాఫీ చేశామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పిస్తూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. పార్టీలకు అతీతంగా పేదల సంక్షేమమే పరమావధిగా అన్ని ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. రానున్న రెండేళ్లలో



నిజామాబాద్ జిల్లాను విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని తెలిపారు.

జిల్లాలో 20,555 మందికి కొత్తగా చేయూత పెన్షన్లు : కలెక్టర్ ఇలా త్రిపాఠి

జిల్లా వ్యాప్తంగా మొత్తం 20,555 మందికి కొత్తగా చేయూత పెన్షన్లు మంజూరయ్యాయని కలెక్టర్ వెల్లడించారు. చేయూత పెన్షన్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి తదుపరి విడతలో ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేస్తుందని, పెన్షన్ రాని వారు ఆందోళనకు గురి కావద్దని సూచించారు. కొత్తగా చేయూత పెన్షన్లు మంజూరు కావడం ఎంతో సంతోషకరమన్నారు. గత కొంతకాలంగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందించడం అభినందనీయమన్నారు. బాల్కొండ నియోజకవర్గం పరిధిలో చేయూత పథకం కింద 3,092 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి సీతక్క లబ్ధిదారులకు పెన్షన్ మంజూరీ పత్రాలను అందజేశారు. కొత్తగా మంజూరైన పెన్షన్ మొత్తాలు ఈ నెల 26వ తేదీన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్.

నేర కార్యకలాపాలకు దూరంగా ఉండాలి.

ఎస్ఐ సాయికృష్ణ.

బాన్సువాడ, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నస్రుల్లాబాద్ ఎస్ఐ సాయికృష్ణ సూచించారు. నస్రుల్లాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లతో సమావేశం నిర్వహించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ శాంతియుత జీవనం సాగించాలని, ఎలాంటి నేరాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా మంచి పౌరులుగా మెలగాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా గొడవలు, బెదిరింపులకు పాల్పడటం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమ



కుటుంబ బాధ్యతలను గుర్తించి సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని సూచించారు. రౌడీషీటర్ల కదలికలపై పోలీసుల నిరంతర నిఘా, పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ సాయికృష్ణ కోరారు.

ఏకగ్రీవంగా నూతన ఆలయ కమిటీ ఎన్నిక



నందిపేట్ బతుకమ్మ.నిజామాబాదు జిల్లా నందిపేట్ మండల కేంద్రం లోని రాజ్ నగర్ హనుమాన్ ఆలయానికి నూతన పాలక వర్గం కొరకు నందిపేట్ రాజు నగర్ దుబ్బా ప్రజలు వార్డ్ సభ్యుల సమక్షంలో నూతన అధ్యక్షులు గా నూకపల్లి శేఖర్ రెడ్డి, ఉప అధ్యక్షులు గా ఆరుట్ల రమేష్, కోశాధికారిగా కోశాధికారిగా అనంతుల రాజును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి ధ్యేయం గా కలిసికట్టుగా ముందుకు సాగుతాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లొ వార్డ్ సభ్యులు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

సొంత స్థలం లేనివారికి ఇళ్లు కట్టివ్వాలి

. . . స్పెషల్ ఫండ్ ఇస్తే మరింత అభివృద్ధి

. . . చేయూత పింఛన్ పంపిణీ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ..

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : అర్బన్ నియోజక వర్గంలో స్థల ప్రభావం ఎక్కువగా ఉంటుందని, స్థలం లేని వారికి ఇల్లు కట్టించి ఇవ్వాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో శుక్రవారం చేయూత పింఛన్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్బన్ నియోజకవర్గంలో మొత్తం సుమారు 38 వేలమంది స్థలాలు లేని వారు ఉన్నారన్నారు. వారందరికీ స్థలం కేటాయించి ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరారు. అలాగే నియోజకవర్గంలో నూతన పింఛన్ కోసం 4,717 మంది దరఖాస్తు చేసుకుంటే 3,564 మందికి మంజూరయ్యా యన్నారు. మిగిలిన వారికి కూడా పరిశీలించి పింఛను అందేలా చూడాలన్నారు. అలాగే ఇటీవల కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి మరమ్మతులు చేయించి లబ్ధిదారులకు అందించాల న్నారు. అర్బన్ లో అనేక సమస్యలు ఉన్నాయని, ఇంచార్జి మంత్రిగా పరిష్కరించాలని ఎమ్మెల్యే చెప్పారు. ప్రధానంగా క్రీడా స్టేడియం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, కళాభారతి పూర్తి చేయాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు స్థల సేకరణ చేయాలని, ఇప్పటికే అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.



అభివృద్ధి జరగాలంటే నియోజకవర్గానికి స్పెషల్ ఫండ్ ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కానీ నిజామాబాద్ అర్బన్ కు మూడేళ్ళయిన ఒక్క రూపాయి అందలేదన్నారు. ఇప్పటికైనా స్పెషల్ ఫండ్ అందజేయాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం మంత్రి దనసరి సీతక్కకు వినతిపత్రం అందజేశారు.

సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పోచారం

. . . నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలి

. . . నాణ్యతలో రాజీ పడొద్దని అధికారులకు సూచన

బాన్సువాడ, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలో నిర్మాణంలో ఉన్న సిద్దాపూర్ రిజర్వాయర్ పనుల పురోగతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ నిర్మాణ పనుల ప్రస్తుత పరిస్థితి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, మిగిలి ఉన్న పనుల వివరాలను కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని



సూచించారు. రిజర్వాయర్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనుల్లో ఎలాంటి నాణ్యతా లోపాలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు. పనుల వేగం పెంచడంతో పాటు నాణ్యత విషయంలో ఎక్కడా



రాజీ పడకూడదని సూచించారు. సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే పరిసర ప్రాంతాల ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. ఈ నేపథ్యంలో నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేలా అట్టహాసంగా జాతీయ యువజన క్రీడలు

. . . ఖేలో ఇండియా లోగో, మస్కట్ ఆవిష్కరించిన జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క

. . . పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు





నిజామాబాద్, బతుకమ్మ : విద్యార్థులు, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా జాతీయ యువజన క్రీడా పోటీలను అట్టహాసంగా నిర్వహించాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి ధనసరి అనసూయ సూచించారు. ఖేలో ఇండియా నేషనల్ యూత్ గేమ్స్--2026లో భాగంగా నిజామాబాద్ జిల్లా వేదికగా డిసెంబర్ 13 నుంచి 17వ తేదీ వరకు టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. దాస్ నగర్ సమీపంలోని నవ్యభారతి గ్లోబల్ స్కూల్ స్టేడియంలో ఈ పోటీలను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా రూపొందించిన ఖేలో ఇండియా లోగో, మస్కట్ లను శుక్రవారం రాత్రి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జిల్లా ఇంచార్జి మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ ఆలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, నగర మేయర్ కూరగాయల ఉమారాణి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, క్రీడా పోటీలకు నోడల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తున్న ట్రైనీ కలెక్టర్ పి.సురేష్, డిప్యూటీ మేయర్ సల్మా తహసీన్, డీ.ఆర్.ఓ గీత, డీ.వై.ఎస్.ఓ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో జరిగే ఈ క్రీడా పోటీల గురించి విద్యార్థుల్లో ఆసక్తిని కలిగించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ ను లాంచనంగా ప్రారంభించి, మంత్రి సీతక్క స్వయంగా సెల్ఫీ దిగారు. ఖేలో ఇండియా లోగోతో ముద్రించిన టీషర్ట్ లు, క్యాప్ లను ఆవిష్కరించి, ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఖేలో ఇండియా క్రీడా పోటీల నిర్వహణ కోసం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాల గురించి కలెక్టర్ ఇలా త్రిపాఠి మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు హైదరాబాద్‌తో పాటు వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, కరీంనగర్ జిల్లాల్లో జాతీయ యువజన క్రీడలు నిర్వహించనున్నదని తెలిపారు. ఇందులో భాగంగా నిజామాబాద్ లో డిసెంబర్ 13 నుండి 17వరకు ఐదు రోజుల పాటు టేబుల్ టెన్నిస్ పోటీలు జరగనున్నాయని వెల్లడించారు. జాతీయ స్థాయి క్రీడలకు అతిథ్యమివ్వడం జిల్లాకు గర్వకారణమని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా యువత, క్రీడాకారులకు క్రీడలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఖేలో ఇండియా క్రీడల విశేషాలు ప్రజలకు చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలకు వేదికగా నిలిచే అవకాశాన్ని అదృష్టంగా భావిస్తూ, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా గొప్పగా నిర్వహించాలని అధికారులకు హితవు పలికారు. ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని అన్నారు. జిల్లాలోని క్రీడా ప్రాంగణాలు, బస్టాండ్లు, ప్రధాన కూడళ్లలో ఖేలో ఇండియా లోగో, మస్కట్‌తో కూడిన కటౌట్లు, బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతీయ క్రీడల సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి క్రీడాస్ఫూర్తిని మరింతగా పెంపొందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని, ఇందులో భాగంగానే స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ టోర్నమెంట్ లో ప్రతిభ కనబర్చిన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు

అభినందించిన ప్రిన్సిపాల్ డా. శోభారాణి



సదాశివనగర్, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి(మర్కల్) కి చెందిన విద్యార్థినులు ఈ నెల 19 వ తేదీన తెలంగాణ యూనివర్సిటీ నందు నిర్వహించిన అంతర కళాశాలల కబడ్డీ టోర్నమెంట్ లో ఉత్తమమైన ప్రతిభ చూపించి ద్వితీయ బహుమతి సాధించారు.ఈ కబడ్డీ టీం నుండి ప్రాతినిద్యం వహించిన విద్యార్థినులు వరుసగా బి. ఏ.సెకండ్ ఇయర్ నుండి ఎం. సరిత,కే. స్వప్న, బి. జడ్. సి ఫస్ట్ ఇయర్ నుండి ఎం. వెన్నెల, బి. కన్య, ఎం. బి. జడ్. పి. ఫస్ట్ ఇయర్ నుండి బి. శ్వేత రాణి ,బి. కామ్. జనరల్ సెకండ్ ఇయర్ నుండి బి. శ్రీవిద్య, బి. కామ్ సి. ఏ. ఫస్ట్ ఇయర్ నుండి సి హెచ్. స్వప్న, కే. పంచపూల, ఎం. మహేశ్వరి బి. ఏ. ఫస్ట్ ఇయర్ నుండి కే. స్వప్న. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి, ఫిజికల్ డైరెక్టర్ రమాదేవి తో పాటు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థినులను అభినందించారు.



'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'పై అవగాహన సదస్సు

బతుకమ్మ మద్నూర్, నవంబర్ 20:కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని అంతపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకంపై శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని పథకం వివరాలను గ్రామస్తులకు క్షుణ్ణంగా వివరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే ప్రభుత్వం ఈ జీవిత బీమాపథకాన్నిఅమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకానికి దరఖాస్తు చేసుకుని, ప్రభుత్వం అందిస్తున్న బీమా ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు విధానం, కావాల్సిన పత్రాలపై లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న వారు:ఈ సదస్సులో మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్ రావు, ఎంపీడీవో సాయిలు, ఎంపీఓ సత్యనారాయణ రెడ్డి, తహసీల్దార్ ఎండీ ముజుబ్, గిర్దావర్ మురళి, గ్రామ సర్పంచ్ పార్వతి బాయ్, ఉప సర్పంచ్ సంగీత అఖిల్ పాల్గొన్నారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరస్ సాయిలు, సలాబత్పూర్ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రామ్ పటేల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దత్తు, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

పౌతి కేసులో లంచం తీసుకుంటూ పట్టుబడిన వార్డు ఆఫీసర్



వెబ్ డెస్క్, బతుకమ్మ : తన పూర్వీకుల నుంచి వచ్చిన ఆస్తిని తన పేరు మీదకు మార్చడానికి లంచం డిమాండ్ చేసిన వార్డు ఆఫీసర్ ను ఏసీబీ అదికారులు పట్టుకున్నారు. కుత్బుల్లాపూర్‌లోని ఎల్లంపేట మున్సిపల్ కార్యాలయం వార్డు అధికారి డి. రవీందర్ రెడ్డి రూ.30 వేల లంచం డిమాండ్ చేశారు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా శుక్రవారం లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వార్డు ఆఫీసర్ రవీంధర్ రెడ్డిని రెడ్ హ్యాండె డెగ్ పట్టుకున్నారు. ఈ మేరకు ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి వార్డు ఆఫీసర్ ను ఏసీబీ కోర్టు ముందు హాజరుపర్చగా న్యాయస్థానం రిమాండ్ కు తరలించింది

నేడు జవహర్ నవోదయ విద్యాలయ పరీక్ష

జిల్లా వ్యాప్తంగా 12 పరీక్ష కేంద్రాల ఏర్పాటు

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్ట్ -2026 పరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు 12 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. శనివారం జరిగే నవోదయ పరీక్షకు జిల్లాలో ఆర్మూర్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ (బాయ్స్) జిరాయిత్ నగర్,ఆర్మూర్ లో జిల్లా పరిషత్ హై స్కూల్ (గర్ల్స్) జంబి హనుమాన్ టెంపుల్ పరీక్ష కేంద్రం, బాల్కొండ లోని జిల్లా పరిషత్ హై స్కూల్, ఎం.పీ.డీ.వో ఆఫీస్ ఎదురుగా పరీక్ష కేంద్రం, భీమ్ గల్ లో జిల్లా పరిషత్ హై స్కూల్ (గర్ల్స్) యందు పరీక్ష కేంద్రం,భీమ్ గల్ లో కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ లో పరీక్ష కేంద్రం, బోధన్ లో విజయ మేరీ హై స్కూల్ రాకాసిపేట్ పరీక్ష కేంద్రం,బోధన్ లో గవర్నమెంట్ హై స్కూల్ బిటి నగర్ పరీక్ష కేంద్రం, కమ్మర్ పల్లి లో జిల్లా పరిషత్ హై స్కూల్ బస్టాండ్ పరీక్ష కేంద్రం, నిజామాబాద్ లో నలంద హై స్కూల్ న్యాల్కల్ రోడ్ పరీక్ష కేంద్రం, నిజామాబాద్ లో సెయింట్ ఫ్రాన్సిస్ ది సేల్స్ హై స్కూల్ (ఎస్.ఎఫ్.ఎస్) సుభాష్ నగర్, నిజామాబాద్ లో గవర్నమెంట్ హై స్కూల్, ఖిల్లా పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. ఈ పరీక్ష ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 01:30 గంటల వరకు ఉంటుందన్నారు. ఈ ఎగ్జామినేషన్ సెంటర్ లో పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు సీపీ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (పాత సెక్షన్ 144 సి.ఆర్.పి.సి) అమలులో ఉంటుందని వెల్లడించారు.ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఇద్దరికి మించి గుంపులుగా చేరడం నిషేదమన్నారు. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు అన్ని పరీక్ష కేంద్రాలలో సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు , జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బందోబస్త్ ఏర్పాటు చేయబడుతుందని , పరీక్ష కేంద్రం వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని సీపీ తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించిన అధికారులు...



ఇందల్వాయి,బతుకమ్మ..ఇందల్వాయి: ఇందిరమ్మ జయంతి సందర్భంగా పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ బీమా పథకాన్ని ఇందల్వాయి మండలంలోని గంగారం తండా గ్రామ పంచాయతీ సచివాలయంలో ఎంపీడీవో అనంతరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిరుమన్ పల్లి సర్పంచ్ చింతల కిషన్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో అనంతరావు మాట్లాడుతూ పేద, నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సంక్షేమ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో నిర్వహించనున్న ఇందిరమ్మ బీమా కార్యక్రమాన్ని గంగారం తండా గ్రామపంచాయతీలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబం ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు సుదర్శన్ నాయక్, వెంగల్పాడు సర్పంచ్ మీనా గంగాధర్, ఎంపీ ఓ శ్రీనివాస్, ఉపసర్పంచ్ ధూమ, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, లోలం పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

ఒకపక్క పెన్షన్లకై ఆహ్వానం

ఇంకోపక్క పోలీసులచే అరెస్టులు



ఏర్రట్ల,బతుకమ్మ: తెలంగాణ ప్రభుత్వంలో నూతనంగా మంజూరు అయిన పెన్షన్ల కార్యక్రమానికి ఒకపక్క అధికారికంగా కార్యక్రమానికి ఆహ్వానిస్తూనే ఇంకోపక్క పోలీసులతో ముందస్తుగా అరెస్టులు చేయించడం ఏ విధమైన ప్రజాపాలన అని ఏర్రట్ల గ్రామ సర్పంచ్ కొలి ప్యాక ఉపేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి,గుల్లే రాజేశ్వర్, ఏర్రట్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పూర్ణానందం విమర్శించారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కును అలాగే ప్రజల తరపున మాట్లాడే హక్కును ఏ ప్రభుత్వం అయినా గౌరవించాలని డిమాండ్ చేశారు.

అంగరంగ వైభవంగా ఆదివాసీ నాయకపోడ్

శ్రీశ్రీ భీమన్న ఉత్సవ దర్బార్ ఐదవ మహాసభ







8 వేల మందితో జనసంద్రంగా మారిన పెర్కిట్

నాయకపోడ్ సమాజ ఐక్యతకు ఘన నిదర్శనం

నాయకపోడ్ సమాజ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

మంత్రులు, ప్రజాప్రతినిధుల హామీ

ఆర్మూర్, బతుకమ్మ : ఆదివాసీ నాయకపోడ్ సమాజ ఐక్యత, ఆత్మగౌరవం, హక్కుల సాధన, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా నాయకపోడ్ సేవా సంఘం నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆర్మూర్ మండలం పెర్కిట్‌లోని శ్రీశ్రీ భీమన్న దేవాలయం వద్ద నిర్వహించిన ఆదివాసీ నాయకపోడ్ శ్రీశ్రీ భీమన్న ఉత్సవ దర్బార్ మరియు ఐదవ మహాసభ అత్యంత వైభవంగా, విజయవంతంగా జరిగాయి. ఈ మహాసభకు నిజామాబాద్ జిల్లాతో పాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 8,000 మంది ఆదివాసీ నాయకపోడ్ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఐక్యతను చాటారు. దీంతో పెర్కిట్ ప్రాంతం నాయకపోడ్ ప్రజలతో జనసంద్రంగా మారింది. సంప్రదాయ ఆచార వ్యవహారాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల మధ్య జరిగిన ఈ మహాసభ సమాజ ఐక్యతను మరోసారి చాటిచెప్పింది. ఈ కార్యక్రమానికి నాయకపోడ్ సేవా సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు గాండ్ల రాంచందర్ సభాధ్యక్షత వహించారు. జిల్లా గౌరవాధ్యక్షులు బండారి భోజన్న తమ విలువైన మార్గదర్శకత్వం, సహకారం అందించారు. వీరిద్దరి నాయకత్వంలో జిల్లా కార్యవర్గం, వివిధ మండలాల నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత సమన్వయంతో మహాసభను అత్యంత ఘనంగా నిర్వహించారు. సమాజ ఐక్యత, అభివృద్ధి, హక్కుల సాధన కోసం సంఘటితంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఆర్మూర్ శాసనసభ్యులు శ్రీ పైడి రాకేష్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాణిక్య రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ గోనె లహరి రఘు, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వినయ్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేసినేని రాజన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పోతిరెడ్డి శంకర్, తెలంగాణ సచివాలయం అడిషనల్ ఎస్పీ పుట్ట దేవిదాస్, జైలర్ శ్రీ కూన ఆనందరావు, జిల్లా గౌరవాధ్యక్షులు బండారి భోజన్న, ఉద్యోగ సంఘం అధ్యక్షులు పుట్ట రాజేశ్వర్, ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి ఇసరపు రవి, నిజామాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల కార్యవర్గ ప్రతినిధులు, ఉద్యోగులు, యువత, ఆదివాసీ నాయకపోడ్ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకపోడ్ సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సంఘ నాయకులు, ప్రతినిధులు ముఖ్య అతిథుల దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యంగా నాయకపోడ్ తెగకు చెందిన అర్హులైన కుటుంబాలకు కుల ధ్రువీకరణ పత్రాల జారీ, మారుపేర్లు, ఇంటిపేర్ల కారణంగా ఎదురవుతున్న సమస్యల పరిష్కారం, విద్యార్థులకు గురుకులాలు, మోడల్ స్కూళ్లలో ప్రవేశాలు, ఉన్నత విద్యలో ఎదురవుతున్న ఇబ్బందులు, ఉద్యోగ నియామకాల సమయంలో సర్టిఫికెట్ల పరిశీలనలో జాప్యం, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు, మైదాన ప్రాంత గిరిజనుల అభివృద్ధి, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర సమస్యలను వివరించారు.ఈ సమస్యలపై స్పందించిన ముఖ్య అతిథులు నాయకపోడ్ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో నాయకపోడ్ యువతకు అపకాశాలు కల్పించే అంశాలపై అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.

అడవి పందిని వేటాడి మాంసం విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

నందిపేట్ బతుకమ్మ:అడవి పంది ని వేటాడి మాంసని విక్రయిస్తున్నట్లు ముగ్గురు ని అటవీ శాఖ అధికారులు అరెస్ట్ చేశారు నందిపేట్ సెక్షన్ పరిధిలోని డొంకేశ్వర్ గ్రామ శివారులో వన్యప్రాణిని చంపి దాని మాంసాన్ని విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు నందిపేట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సుధాకర్ మరియు బీట్ ఆఫీసర్ లింబద్రి వుంటావుటిన సంఘటన స్థలానికి చేరుకుని మాంసని పరిశీలించగా అది అడవి పంది మాంసంగా గుర్తించి ఈ ఘటనకు సంబంధించి అడవి పంది మాంసంతో పాటు, వేటకుఉపయోగించిన ఎమ్ ఆ మోపెడ్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని, ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగ నిందితులు నిర్మల్ జిల్లా, కుంటాల మండలం, ఓలా గ్రామానికి చెందినవారిగా గుర్తించడంతో పాటు, అడవి పందిని తామే చంపినట్లు అంగీకరించినట్లు అధికారులు తెలిపారు.నిందితులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి,



న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరుణ్ కుమార్ తెలిపారు.వారు మాట్లాడుతూ వన్యప్రాణుల వేట, అక్రమ రవాణా మరియు మాంసం విక్రయాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

డోంగ్లిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాపై అవగాహన సదస్సు

మద్నూర్,బతుకమ్మ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకంపై డోంగ్లి మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ఈ బీమా ద్వారా కుటుంబానికి రూ. 5 లక్షల వరకు ఆర్థిక రక్షణ లభిస్తుందని వివరించారు. కాబట్టి మండలంలోని అర్హులందరూ నిర్లక్ష్యం చేయకుండా తమ వివరాలను నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రమ్య, సర్పంచ్ రేఖా శివాజీ పటేల్, ఎంపీడీఓ (వీఆర్ఓ) జగదీశ్, పంచాయతీ కార్యదర్శి (గ్రా) సవాయి సింగ్, నాయకులు అనిల్, గజానంద్ దేశాయ్, ఆయా గ్రామాల సర్పంచులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



చలికాలంలో రోజూ తగినంత నీళ్లను తాగాల్సిందే..

నీరు తగ్గితే ఈ సమస్యలు వస్తాయి..

వెబ్ డెస్క్, బతుకమ్మ:శరీరంలో నీటి కొరత ఏర్పడకుం డా చూడ డమే కాదు, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడడలోనూ నీరు కీలక పాత్ర పోషిస్తుంది. ము ఖ్యంగా శ్వాసనాళాల లోపలి పొరపై ఉండే శ్లేష్మం తగినంత తేమతో ఉండేలా సహాయపడుతుంది. ఈ శ్లేష్మం గాలితోపాటు లోపలికి వచ్చే ధూళి, అలర్జీ కారకాలు, ఇతర హానికర కణాలను అడ్డుకుంటుంది. చలికాలంలో దాహం తక్కువగా అనిపించడంతో చాలామంది నీరు తాగడం తగ్గిస్తారు. అయితే ఈ సమయంలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, వాతావరణ మార్పులు, వాయు కాలుష్యం వల్ల ఊపిరితిత్తులపై ఒత్తిడి పెరుగుతుంది. అందువల్ల తగినంత నీరు తీసుకోవడం మరింత అవసరం.

శ్లేష్మంతో ఉపయోగమేమిటి..?

శ్వాసనాళాల్లో ఉండే శ్లేష్మం కేవలం దగ్గు, జలుబు సమయంలో ఏర్పడే పదార్థం మాత్రమే కాదు. ఇది శరీరానికి సహజ రక్షణ కవచంలా పనిచేస్తుంది. గాలితో లోపలికి వచ్చే ధూళి, సూక్ష్మజీవులు, కాలుష్య కణాలను పట్టుకుని ఉంచుతుంది. శ్వాసనాళాల్లో ఉండే వెంట్రుక ల్లాంటి సన్నని నిర్మాణాలు ఈ శ్లేష్మాన్ని క్రమంగా గొంతు వైపు కదిలిస్తాయి. అక్కడి నుంచి అది మింగడం లేదా దగ్గడం ద్వారా బయటకు వెళ్తుంది. ఈ ప్రక్రియ సక్రమంగా జరగాలంటే శ్లేష్మం తగినంత పలుచగా, తేమతో ఉండాలి. శరీరంలో నీటి కొరత ఏర్పడితే అది చిక్కగా మారి బయటకు వెళ్లడం కష్టమవుతుంది. దీంతో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి మరింత అసౌకర్యం కలుగుతుంది.

దాహం వేయకపోయినా నీళ్లను తాగాల్సిందే..

చలికాలంలో దాహం వేయకపో యినా క్రమం తప్పకుండా నీరు తాగాలి. శ్వాస, మూత్ర విసర్జన, చెమట ద్వారా శరీరం నిరంతరం నీటిని కోల్పోతుంది. జ్వరం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, కొన్ని మందుల వల్ల నీటి అవసరం పెరు గుతుంది. నీటితోపాటు సూప్‌లు, పులుసులు, పుచ్చకాయ, నారింజ, దోసకాయ, టమాటా వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారాలు కూడా ఉపయోగపడతాయి.అయితే ఎక్కువ నీరు తాగడం వల్ల కాలుష్య ప్రభావం తొలగిపోదు. ఊపిరితిత్తు ల్లోకి చేరిన కాలుష్య కణాలను నీరు బయటకు పంపలేదు. అందువల్ల గాలి నాణ్యత సూచనలు పాటించ డం, కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పు డు బయట వ్యాయామం తగ్గించడం, పొగకు దూరంగా ఉండడం, ఇంటి గాలి నాణ్యతను మెరుగుపరచడం అవసరం.

రోజుకు ఎంత నీరు తాగాలి..

ఊపిరితిత్తుల ఆరోగ్యానికి రోజుకు ఎంత నీరు తాగాలనే ప్రత్యేక పరిమాణం లేదు. వయసు, శరీర బరువు, శారీరక శ్రమ, వాతావరణం, ఆరోగ్య పరిస్థితులను బట్టి నీటి అవసరం మారుతుంది. దాహం వేసే వరకు వేచి ఉండకుండా రోజంతా కొద్దికొద్దిగా నీరు తాగాలి. గుండె లేదా మూత్రపిండాల సమస్యలతో నీటిని పరిమితంగా తీసుకోవాల్సినవారు వైద్యుల సూచన పాటించాలి. నిరంతర దగ్గు, ఆయాసం, అధిక కఫం, పిల్లికూతలు వంటి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలి. ఉబ్బసం, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారు సూచించిన మందులను కొనసాగించాలి. తగినంత నీరు తాగడంతోపాటు వ్యాయామం, టీకాలు, కాలుష్య నివారణ, పొగకు దూరంగా ఉండడం కూడా ఊపిరితిత్తుల ఆరోగ్యానికి అవసరమని నిపుణులు చెబుతున్నారు.